# JEE(ADVANCED)-2015 ANALYSIS

ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన విద్యాసంస్థలు ఐఐటిలు. విద్యార్థులపై జాలి, కరుణ ప్రదర్శిస్తూ, పరీక్షాపత్రాలను రూపొందించితే, వాటి ప్రతిష్ఠను, ప్రత్యేకతను ఐఐటిలు కాపాడుకోలేవు. అందుకనే, జేఈఈ(అడ్వాన్స్డ్)-2015 పరీక్షలోని ప్రశ్నలను, అద్భుతంగా రూపొందించారు ఐఐటి ప్రొఫెసర్లు. విద్యార్థుల్లోని ప్రతిభకు, ఆత్మవిశ్వాసానికి పరీక్ష పెట్టేలాగా ఉన్నాయి ప్రశ్నలు. సబ్జెక్టులోతుల్లోకివెళ్ళి, అర్థంచేసుకొన్న విద్యార్థులు మాత్రమే ఇలాంటి ప్రశ్నలను సాధించగలుగుతారే తప్ప, గుడ్డిగా, వందలకొద్ది ప్రశ్నలను సాధనచేసి, అలాంటి ప్రశ్నలే పరీక్షలో ఉంటాయని ఊహించుకొని వెళ్ళే విద్యార్థులు, ఇలాంటి ప్రశ్నలను ఏమాత్రం సాధించలేరు. ఋణాత్మక(నెగెటివ్) మార్కులను, ఒకటికంటే ఎక్కువ సరైన సమాధానాలు ఉండే మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలను పెంచడం ద్వారా, ఊహించి సమాధానాలను గుర్తించే విద్యార్థులను అడుగు ముందుకు వేయనీయకుండా చేశారు పరీక్ష ప్రశ్నాపత్రాల రూపకర్తలు. సాధారణంగా, జేఈఈ మేయిన్స్ పరీక్షతో సహా, అన్ని ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షల్లో ప్రశ్నలు, మార్కెట్‌లో లభించే పుస్తకాలు, విద్యాసంస్థలు ఇచ్చే స్టడీ మెటీరియల్స్ నుండి యథాతథంగానో లేక, కాస్త అంకెలు అక్షరాలు మార్చుచేసో, ఇవ్వడం జరుగుతుంది. కాని జేఈఈ(అడ్వాన్స్డ్) పరీక్షలో మాత్రం ప్రశ్నలు కొత్తవిగా, విద్యార్థి అప్పటికప్పుడే ఆలోచించి, సమాధానం రాసేలా ఉంటాయి. ఇలాంటి ప్రశ్నలు 2015 పరీక్షపత్రంలో చాలా ఉన్నాయి. అనుకోని సందర్భంలో కొత్త సమస్యలెదురయితే, వాటిని ఎదుర్కొని, సాధించే తెలివితేటలున్న విద్యార్థుల కోసమే ఐఐటిలు వెతుకుతుంటాయి. అలాంటి విద్యార్థులను చేర్చుకోవాలంటే, ఇలాంటి ప్రశ్నలు రూపొందించక తప్పదు. విద్యార్థులు కూడా ఐఐటిల్లో ప్రవేశం పొందాలంటే, ఈ స్థాయికి ఎదగవలసిందే. 2015 పరీక్షా ప్రశ్నా పత్రం చూసిన తరువాత, ఐఐట్(అడ్వాన్స్డ్)కు తయారవదలచుకొన్న విద్యార్థులు నేర్చుకోవలసిన పాఠం ఏమిటంటే, ఈ పరీక్షలో విజయం సాధించాలంటే, కేవలం గంటలకొద్దీ సాధన చేస్తే సరిపోదు, సబ్జెక్ట్ లోతుల్లోకి వెళ్ళి ఏ మూలా వదలకుండా అధ్యాయనం చేయాలి. స్వంతగా ఆలోచించడం, సందేహాలను నివృత్తిచేసుకొని, స్వయంగా ప్రశ్నలు సాధించడం అలవాటు చేసుకోవాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గూడా పిల్లల్ని ఈ దిశగా ప్రోత్సహించాలి. ఎగ్జామినేషన్ పాయింట్ ఆఫ్ వివ్ (Examination point of view)తో కాకుండా, సబ్జెక్ట్ నాలెడ్జ్ పాయింటాఫ్‌వివ్ (Subject knowledge point of view)తో ప్రిపరేషన్ ఉండాలి. కొన్ని కోచింగ్ సెంటర్ల వాళ్ళు చెప్పేమాటల్ని నమ్మి, పేపరు ఈ విధంగా ఉంటుందని ఊహించుకొని వెళ్ళకుండా, ఎలాంటి ప్రశ్నలెదురైనా, సాధించేలాగా సబ్జెక్ట్ చదివి, పరీక్షకు వెళ్ళాలి.

జేఈఈ(అడ్వాన్స్డ్), గణితశాస్త్రం(మేథమెటిక్స్) విభాగంలో ఎక్కువశాతం ప్రశ్నలు కాన్సెప్ట్‌బెస్డ్ పే ఉన్నాయి. కలనగణితం(క్యాలుకులస్) మరియు కోఆర్డినేట్ జ్యామెట్రిల నుండి ఎక్కువ ప్రశ్నలు, ఎక్కువ కఠినమైన ప్రశ్నలు ఉన్నాయి. ఆల్జీబ్రా(బీజగణితం) మరియు ట్రిగొనొమెట్రి(త్రికోణమితి)ల నుండి సాధారణమైన ప్రశ్నలే ఉన్నాయి. కాని ఇవి లెంది(lengthy)గా ఉన్నాయి. అంటే విద్యార్థి, ఈ తేలికయిన ప్రశ్నలవైపు ఆకర్శితుడై, వీటిని సాధించడంలో ఎక్కువసమయం వృథా చేసుకొంటే, మిగతా ప్రశ్నలు సాధించడానికి సమయం సరిపోదు. ప్రశ్నాపత్రాన్ని ఆవిధంగా రూపొందించారు ప్రొఫెసర్లు.

రసాయనశాస్త్రం మరియు గణితశాస్త్రం ప్రశ్నలు భౌతికశాస్త్రం ప్రశ్నల కంటే కఠినంగా ఉన్నాయి. ఈ సంవత్సరం 504 మర్కులకు, దాదాపుగా 175 మార్కులు కటాఫ్ ఉంటుందని అంచనా!.

## JEE(ADVANCED)-2015 MARKS DISTRIBUTION.

| Question Pattern for Each Subject in Paper 1 | | | | |
|---|---|---|---|---|
| | **One or More than One Correct Answer Type MCQs** | **Single Digit Integer Answer Type Questions** | **Match the Column Type MCQs** | **Total** |
| Questions per Subject | 10 | 8 | 2 | 20 |
| Marks per Question | 4 | 4 | 8 | - |
| Negative Marking | -2 | 0 | -4 | - |
| Marks per Subject | 40 | 32 | 16 | 88 |
| Total Questions | 30 | 24 | 6 | 60 |
| Total Marks | 120 | 96 | 48 | 264 |

| Question Pattern for Each Subject in Paper 2 | | | | |
|---|---|---|---|---|
| | **One or More than One Correct Answer Type MCQs** | **Single Digit Integer Answer Type Questions** | **Comprehension MCQs** | **Total** |
| Questions/Subject | 8 | 8 | 4 | 20 |
| Marks per Question | 4 | 4 | 4 | 4 |
| Negative Marking | -2 | 0 | -2 | - |
| Marks per Subject | 40 | 32 | 16 | 80 |
| Total Questions | 24 | 24 | 12 | 60 |
| Total Marks | 96 | 96 | 48 | 240 |